సంపుటి :03 సంచిక :46 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శుక్రవారం 27, మార్చి 2026

## భద్రకాళి అమ్మవారికి లక్ష పుష్పార్చన

- హాజరైన ఎమ్మెల్యే నాయిని
- అమ్మ వారికి ప్రత్యేక పూజలు

వివరాలు 3వ పేజీలో..





# కళ్యాణం.. వైభోగం

2లో..

- సీతారాముల పరిణయం.. ఆనంద రాగాల శుభయోగం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు
- వీధి వీధినా వెలసిన కల్యాణ మండపాలు
- జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన వీధులు
- భద్రగిరిలో అట్టహాసంగా కల్యాణ మహోత్సవం
- రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ దంపతుల పట్టు వస్త్రాల సమర్పణ

రఘువంశ రామయ్య సుగుణాల సీతమ్మ.. వారామాలకై వీచు సమయాన శివధనువు విరిచాకే వధువు మాది గెలిచాకే మోగింది కల్యాణ శుభవీణ కళ్యాణం అంటూ.. శ్రీసీతారాములను శుక్రవారం భక్తులు వేనోళ్ల కీర్తించారు. బంతిపూల మాలలతో అలంకరణలు, అరిటాకుల తోరణాలతో కల్యాణ మండపాలు కళ కళలాడాయి. మండ పాలపై సీతారాములు కొలువుదీరగా, వేద పండితులు కల్యాణ మంత్రాలు పలుకుతుండగా, అవి నలుదిశలా ప్రతి ధ్వనిస్తుండగా.. సరిగ్గా 12 గంటలకు అభిజిత్ ముహూర్తాన సీతమ్మకు మంగళ ధారణ జరిగింది. భక్తుల కరతాళ ధ్వనులు మిన్నంటగా, వారి మనసులు పారవశ్యంలో మునిపోగా శ్రీరామనవమి ప్రతి ఇంటా ఆనందాలు తెచ్చింది. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉప్పొంగిపోయింది. అలాగే, భద్రగిరి కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. రాష్ట్రి ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

— అక్షరదర్బార్, వరంగల్

## బడా బకాయిదారులకు రెడ్ నోటీసులు

- కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్
- 6,7,8 డివిజన్లలో పన్ను వసూళ్ల పరిశీలన

04



## ఏప్రిల్ 25న భారీ సభ

- ఆ రోజే మా పార్టీ ఆవిర్భావం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- మేడ్చల్ వేదికగా సభ నిర్వహిస్తామని ప్రకటన

04

అక్షరదర్బార్, నిజామాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీపై సంచలన ప్రకటన చేశారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్ర వారం ఆమె నిజామాబాద్ నుంచి ఈ కీలక ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఏప్రిల్ 25వ తేదీన కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు ఆమె అధికారికంగా వెల్లడించారు. అదే రోజున పార్టీ పేరుతో పాటు జెండాను కూడా ఆవిష్కరించనున్నట్లు ప్రకటించి రాజకీయ వర్గాల్లో వేడి రాజేశారు.



## పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ

- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపై ఎక్సైజ్ సుంకం సడలింపులు
- పెట్రోల్‌పై రూ.13 నుంచి రూ.3 కు తగ్గింపు
- డీజిల్‌పై పూర్తిగా సుంకం ఎత్తివేత
- ఇంధన ధరలు తగ్గే అవకాశం?

03





శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో

# కల్యాణం.. వైభోగం

- సీతారాముల పరిణయం.. ఆనంద రాగాల శుభయోగం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబురాలు
- వీధి వీధినా వెలసిన మండపాలు
- జై శ్రీరామ్ నినాదాలతో ప్రతిధ్వనించిన వీధులు
- భద్రగిరిలో అట్టహాసంగా కల్యాణ మహోత్సవం
- రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ దంపతుల పట్టు వస్త్రాల సమర్పణ

అక్షరదర్బార్, భద్రాచలం / వరంగల్ భద్రాద్రి క్షేత్రంలో జగదభిరాముడి కల్యాణ మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వేద మంత్రాల సాక్షిగా జరిగిన ఈ వేడుకతో భద్రగిరి మొత్తం రామనామ స్మరణతో మారుమ్రోగింది. మిథిలా స్టేడియం వైకుంఠాన్ని తలపించింది. భక్తులు భక్తి పారవస్యంతో పులకించిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా భద్రాద్రికి విచ్చేశారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముత్యాల తలంబ్రాలను అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ వేడుకలో పాల్గొన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ కూడా హాజరయ్యారు. దేవస్థానం పండితులు భక్తులకు కల్యాణ విశిష్టతను వివరించారు. భద్రాచలంలో రూ.351 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. భద్రాద్రిని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. రామయ్యకు అభిముఖంగా సీతమ్మను ఆసీనులను చేశారు. ప్రవరణ, మోక్షబంధనం, యజ్ఞోపవీతం పూర్తి చేశారు. వర పూజ చేసి స్వామికి ప్రత్యేక అలంకారాలు చేశారు. మధుపర్కాలు సమర్పించారు. భక్త రామదాసు చేయించిన పచ్చల పతకాన్ని రామయ్యకు అలంకరించారు. చింతాకు పతకాన్ని సీతమ్మకు వేశారు. శ్రీరామమాడను లక్ష్మణ స్వామికి అలంకరింపజేశారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. భక్తుల జయజయధ్వానాల మధ్య కల్యాణఘట్టం ముగిసింది.

## - ఉమ్మడి జిల్లాలోనూ

ఉమ్మడి జిల్లాలోనూ సీతారాముల కల్యాణ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజాప్రతినిధులు సహా చిన్నా పెద్ద అందరూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. హనుమకొండ రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో శుక్రవారం శ్రీసీతారాముల కళ్యాణ వేడుక ఘనంగా జరిగింది.

## ఎమ్మెల్యే రేవూరి, ఇనగాల పూజలు

అక్షర,దర్బార్ పరకాల: నడికూడ మండలం వరికోల్ గ్రామంతో పాటు పరకాల పట్టణంలోని పలు ఆలయాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కళ్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా కుడా చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి పరకాల మండలం మల్లక్కపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీస్సులు పొందారు.

## చిట్యాల మండలంలో..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చింతలపల్లి వెంకట్రావుపల్లి చిట్యాల గ్రామాల్లో రాములోరి కళ్యాణం నిర్వహించి అనంతరం మహన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

అక్షర దర్బార్, పరకాల: కరీంనగర్ పట్టణంలోని మహాశక్తి ఆలయంలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా బీజేపీ నేత లాడే శివ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేడుకలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో..

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి రాజమణి దంపతులు, సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ దంపతులు అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి లక్ష్మీ దంపతులు తలంబ్రాలు పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్య వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి లక్ష్మీ దంపతులు అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై పరమేశ్వర్ దంపతులు దిడ్డి రమేష్, ప్రభాకర్, గెద్దమారి సురేష్, కడారి చంద్రమౌళి, మంత్రి రాజు, తుమ్మ ప్రభాకర్, కొత్తపెల్లి శ్రీకాంత్, మోరి రంజిత్, ఉప్పు రాజు, రమేష్, అబ్బు రాజు, గంగుల కృష్ణారెడ్డి, నీల రంగారెడ్డి, నాగరాజు, నరహరిశెట్టి రామకృష్ణ, అనుకారి శివాజీ, పల్లం ఆనంద్, అనుమాండ్ల రమేష్ పాల్గొన్నారు.

## ప్రగతి సింగారం గ్రామంలో

ప్రగతి సింగారం గ్రామంలో సీతారాముల కళ్యాణ వేడుకలకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి దంపతులు హాజరై పూజలు చేశారు. కళ్యాణం, అన్నదాన వితరణ దాతగా పెద్దిరెడ్డి ఉమా రఘోత్తం రెడ్డి, కళ్యాణ నిర్వాహకులు బొనేపల్లి లావణ్య రఘుపతి రెడ్డి, సర్పంచ్, పాలకవర్గం పాల్గొన్నారు.

## వెంకటేశ్వరపల్లిలో ఘనంగా వేడుకలు..

అక్షర దర్బార్, కమలాపూర్: కమలాపూర్ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు పండాలని, గ్రామం సస్యశ్యామలం కావాలని శ్రీరామచంద్రుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందోటి రాజు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కుంకుమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు



చిట్యాల లో..



మల్లక్కపేట ఆలయంలో ఇనగాల వెంకట్రామి రెడ్డి పూజలు

# పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ

- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపై ఎక్సైజ్ సుంకం సడలింపులు
- పెట్రోల్‌పై రూ.13 నుంచి రూ.3 కు తగ్గింపు
- డీజిల్‌పై పూర్తిగా సుంకం ఎత్తివేత
- ఇంధన ధరలు తగ్గే అవకాశం?



అక్షరదర్బార్, హైదరాబాద్ : అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పెట్రోల్‌పై లీటరుకు ఎక్సైజ్ సుంకాన్ని రూ.13 నుంచి రూ.3కు తగ్గించగా, డీజిల్‌పై ఉన్న రూ.10 సుంకాన్ని కేంద్రం పూర్తిగా తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంతో వాహనదారుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయన్న ఆశలు చిగురిస్తున్నాయి. కానీ, క్షేత్రస్థాయిలో వెంటనే ధరలు తగ్గే అవకాశం తక్కువని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత కొన్ని వారాలుగా అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలైన ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ ఆ భారాన్ని వినియోగదారులపై వేయకుండా నిరోధించాయి. ఈ క్రమంలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్‌పై రూ.24, డీజిల్‌పై రూ.30 వరకు ఈ కంపెనీలు నష్టపోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభుత్వం తగ్గించిన ఈ ఎక్సైజ్ సుంకాన్ని ఆయిల్ కంపెనీలు తమ పాత నష్టాలను పూడ్చుకోవడానికి లేదా భవిష్యత్తులో ధరలు మరింత పెరగకుండా అడ్డుకోవడానికి బఫర్‌గా ఉపయోగించుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం పన్నులు తగ్గించినా, ఆయిల్ కంపెనీల ఆర్థిక పరిస్థితి కారణంగా రిటైల్ అవుట్‌లెట్లలో వినియోగదారులు కొనుగోలు చేసే ధరల్లో తక్షణ మార్పులు ఉండకపోవచ్చు. కంపెనీలు తమ నష్టాలను సర్దుబాటు చేసుకున్న తర్వాతే ధరల తగ్గింపు ప్రయోజనాన్ని సామాన్యులకు బదిలీ చేసే అవకాశం ఉంది. దీంతో కేంద్రం సుంకాలు తగ్గించినప్పటికీ, సామాన్యుడి జేబుకు తక్షణ ఉపశమనం లభించడం కష్టమేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## డాబా పైనుంచి పడి వ్యక్తి మృతి

- కోతులను తరిమే క్రమంలో ప్రమాదం
- పత్తిపాక గ్రామంలో ఘటన



అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో పండుగ పూట విషాద ఘటన చోటు చేసుకుంది. కోతులను తరిమే క్రమంలో ఓ వ్యక్తి పై అంతస్తు నుంచి జారి పడి మృతి చెందాడు. ఎస్సై జె. పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తడక కరుణాకర్ (ఎల్ఐసీ ఏజెంట్) ఇంటి పై అంతస్తులోకి కోతులు రావడంతో వాటిని తరిమేందుకు వెళ్లాడు. ఈ సమయంలో కోతులు ఒక్కసారిగా అతని వైపు రావడంతో భయంతో తప్పించుకునే ప్రయత్నంలో కాలుజారి పై అంతస్తు నుంచి కిందపడిపోయాడు. ఈ ఘటనలో కరుణాకర్‌కు తలకు, కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. చెవులు, ముక్కు నుంచి రక్తస్రావం జరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.



## బావుల్లో ఈతకు వెళ్లొద్దు

అక్షర దర్బార్ చిట్యాల : మండలంలోని ఆయా గ్రామాల వెలపల ఉన్న వ్యవసాయ బావుల్లో ఈత కొట్టడం ప్రమాదకరమని విద్యార్థులు బావులుకి వెళ్లకూడదని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. ఈత రానివారు ఈత నేర్చుకునే వారు సెలవులలో ఇండ్లకు వచ్చిన విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎస్.ఐ. సతీష్ ఆదేశాల మేరకు చిట్యాల పోలీస్ కానిస్టేబుల్ సందీప్, శుక్రవారం క్షేత్రస్థాయిలో బావుల వద్ద ఈత కొడుతున్న విద్యార్థులను కలిసి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బావుల్లో లోతు తెలియకుండా దిగడం, నీటిలో నాచు లేదా బురద ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా బావుల వద్దకు రావడం సరి కాదని, ప్రాణాల కంటే వినోదం ముఖ్యం కాదని హితవు పలికారు.

## భద్రకాళి అమ్మవారికి లక్ష పుష్పార్చన

- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



అక్షరదర్బార్, హనుమకొండ: శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం భద్రకాళి అమ్మవారికి లక్ష పుష్పార్చన పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమ్మవారికి లక్షల సంఖ్యలో పుష్పాలు సమర్పిస్తూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సుభిక్షం, సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమం ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భద్రకాళి అమ్మవారి కటాక్షంతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రాంతీయ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెరుగుతున్న విద్యుత్ వినియోగం

- ఎన్పీడీసీఎల్ పరిధిలో 6574 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ రికార్డు నమోదు



అక్షరదర్బార్ , హనుమకొండ : తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ వినియోగం రోజు రోజుకు పెరుగుతూ సరికొత్త రికార్డును నమోదు అవుతుందని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం సంస్థ పరిధిలో ఏకంగా 6574 మెగావాట్ల అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదైందని, ఇప్పటివరకు నమోదైన అత్యధిక గరిష్ట డిమాండ్ అని పేర్కొన్నారు . గురువారం 6457 మెగావాట్ల రికార్డు డిమాండ్ సంఖ్యను అధిగమిస్తూ శుక్రవారం 6574 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ రికార్డు నమోదు అయ్యిందని తెలిపారు. మరో 117 మెగావాట్ల అదనపు డిమాండ్‌తో సరికొత్త మైలురాయిని చేరుకున్నట్లు సీఎండీ పేర్కొన్నారు. రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరుగుతుండటంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని సీఎండీ తెలిపారు . డిమాండ్ ఎంత పెరిగినప్పటికీ, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళికలతో, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. సంస్థ నిర్వహణ సామర్థ్యానికి, వినియోగదారులకు అందిస్తున్న మెరుగైన, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాకు ఈ గరిష్ట డిమాండ్ అద్దం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులకు అందించే నాణ్యమైన విద్యుత్ సరఫరాలో ఎన్పీడీసీఎల్ సిబ్బంది నిర్విరామ కృషి , నిర్వహణ నైపుణ్యానికి తార్కాణమని సీఎండీ వరుణ్ రెడ్డి వివరించారు. వినియోగదారులకు అందించే సేవా నాణ్యతే తమ లక్ష్యమని, ఆ దిశగా సంస్థ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.



## మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్య

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, శుక్రవారం మొగుళ్లపల్లి మండలంలోని లక్ష్మీ సాయి గార్డెన్ మొగుళ్ళపల్లి పాత్రికేయులు సమావేశమయ్యారు ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నిమ్మల సారయ్యను (వి 6 వెలుగు) ప్రధాన కార్యదర్శిగా కట్కూరి ఐలయ్య గౌరవ అధ్యక్షునిగా క్యాతరాజు రమేష్(ఆంధ్ర జ్యోతి), ఉపాధ్యక్షులుగా ఉప్పుల రవి కిరణ్(ఆర్ బి న్యూస్), గుండారపు రమేష్,(భూగోళం) సహాయ కార్యదర్శిలుగా వేముల నవీన్ (నమస్తే తెలంగాణ) రాళ్ళబండి శ్రీనివాస్,(అక్షర దర్బార్) కోశాధికారిగా నాసాని విద్యాసాగర్,(న్యూస్ 10) ప్రచార కార్యదర్శిగా క్యాతరాజు రజనీకాంత్,(పీపుల్స్ డైరీ) ముఖ్య సలహాదారులుగా పెద్దోజు దేవేందర్,(ప్రజాజ్యోతి) సంయుక్త కార్యదర్శిగా చెక్క శ్రీధర్(నేటిదాత్రి), కార్యవర్గ సభ్యులుగా, తోకల వేణు,(ఈనాడు) చింతగింది రమేష్,(సాక్షి ) బండారి మహేష్, గుండబోయిన తిరుపతి, ఓరుగంటి రఘుపతి, యాంసాని రాజు, బొల్లపల్లి కుమార్, రమేష్, చెర్లపల్లి వెంకటేశ్వర్లు,గా కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

# కాంట్రాక్టర్ పై ఏపీఏవో దాడి

- విచక్షణారాహిత్యంగా బూతు పురాణం
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

అక్షరదర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి కలెక్టరేట్లో ఓ అధికారి వీరంగం సృష్టించాడు. బిల్లుల చెల్లించాలని అడిగినందుకు ఆగ్రహంతో కాంట్రాక్టర్‌పై దాడి చేశాడు. బూతులతో విరుచుకుపడ్డాడు. ఈ ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. బిల్లులు క్లియర్ చేయాలని కోరేందుకు వీరేందర్ అనే కాంట్రాక్టర్ గురువారం కలెక్టరేట్‌లోని ఏపీఏఓ ఫణి భూషణ కశ్యప వద్దకు వెళ్లాడు. గతంలో బిల్లుల విషయంలో తనను వేధిస్తున్నారని వీరేందర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న అధికారి ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ విషయమై నిలదీయగా అధికారి సహనం కోల్పోయి వీరేందర్‌పై దాడికి దిగాడు. టేబుల్ మీద ఉన్న వస్తువులతో బలంగా కొట్టడంతో కాంట్రాక్టర్ ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు వెంటనే భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. తనపై దాడి చేసి గాయపరిచిన ఏపీఏఓ ఫణి భూషణ కశ్యపపై ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కలెక్టరేట్ వంటి అత్యున్నత కార్యాలయంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి.. కాంట్రాక్టర్లను ఇలా వేధించడం, దాడులకు పాల్పడటంపై తోటి ఉద్యోగులు సైతం విస్మయం వ్యక్తం చేశారు. సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేస్తున్నాడు.

# బడా బకాయిదారులకు రెడ్ నోటీసులు

- కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్
- 6,7,8 డివిజన్లలో పన్ను వసూళ్ల పరిశీలన

అక్షరదర్బార్, హనుమకొండ: బడా బకాయిదారులకు తక్షణమే రెడ్ నోటీసులు అందజేసి పన్ను వసూళ్లు చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పరిధిలోని 6, 7, 8 డివిజన్ లలో పన్ను వసూళ్ల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పన్ను వసూళ్ల విధానాన్ని సంబంధిత వార్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తిపన్ను వడ్డీ మాఫీ లేదని స్పష్టం చేశారు. నగర ప్రజలు ఈ నెల 31వ తేదీలోపు పన్నులు చెల్లించి జరి మానాల బారిన పడకుండా ఉండాలని, ఇంకా నాలుగురోజుల సమయం ఉందని, పన్నులు చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపునకు కేవలం 4 రోజులు మాత్రమే గడువు ఉన్నందున పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఇంటి నుండి వసూలు చేపట్టాలని, ముఖ్యంగా 400 మంది బడా బకాయి దారులకు రెడ్ నోటీసులు అందజేసి వెంటనే వారి నుండి పన్నులు వసూళ్లు చేపట్టేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కమిషనర్ చంద్రశేఖర్, ఈఈ మహేందర్ రెవెన్యూ అధికారి బాకం సంతోష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్ క్రాంతి, బిల్ కలెక్టర్లు శివసాయి, అజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న భారీ సభ

- ఆ రోజే మా పార్టీ ఆవిర్భావం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- మేడ్చల్ వేదికగా సభ నిర్వహిస్తామని ప్రకటన



అక్షరదర్బార్, నిజామాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీపై సంచలన ప్రకటన చేశారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆమె నిజామాబాద్ నుంచి ఈ కీలక ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఏప్రిల్ 25వ తేదీన కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు ఆమె అధికారికంగా వెల్లడించారు. అదే రోజున పార్టీ పేరుతో పాటు జెండాను కూడా ఆవిష్కరించనున్నట్లు ప్రకటించి రాజకీయ వర్గాల్లో వేడి రాజేశారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ గ్రామంలోని అద్వయ కన్వెన్షన్‌లో పార్టీ ఆవిర్భావ సభను భారీ ఎత్తున నిర్వహించనున్నారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. మార్పును కోరుకునే అభ్యుదయవాదులు అందరూ తనతో కలిసి నడవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తన మెట్టినిల్లు అయిన నిజామాబాద్ నుంచే ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించడం వెనుక ప్రత్యేక కారణం ఉందని కవిత పేర్కొన్నారు. నిజామాబాద్ మట్టి నుంచి వచ్చే ఆలోచన దేశాన్ని ప్రభావితం చేస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఒక బలమైన రాజకీయ శక్తి అవసరమని.. 'సర్వోదయ తెలంగాణ' సాధనే లక్ష్యంగా కొత్త పార్టీ వస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణ సాధించి పన్నెండేళ్లు గడిచినా.. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిపాలన తీరుపై ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందని హితవు పలికారు. కొత్త తరం నాయకత్వానికి, మహిళా సాధికారతకు తన పార్టీలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని కవిత వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆమె తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీల ఓటు బ్యాంకుపై ఈ కొత్త పార్టీ ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై రాజకీయ విశ్లేషకులు ముమ్మరంగా చర్చిస్తున్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు సాంస్కృతిక మూలాలను నమ్ముకున్న కవిత.. తన అజెండాను ఏప్రిల్ 25న పూర్తిస్థాయిలో ప్రకటించనున్నారు.

# కళ్యాణ వేడుకల్లో కలెక్టర్ దంపతులు

అక్షరదర్బార్, హనుమకొండ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్పీడీసీఎల్ సిఎండీ వరుణ్ రెడ్డితో కలిసి రెవెన్యూ కాలనీలోని శ్రీరామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రాల నడుమ నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ దంపతులు, ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ మనకు ధర్మం, న్యాయం, సత్యనిష్ఠ వంటి విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. భగవాన్ శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, సౌహార్ద్రత పెంపొందించుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.





## మెట్టుగుట్టపై వైభవంగా
# సీతారాముల కళ్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

అక్షరదర్బార్, మడికొండ: మెట్టుగుట్టపై శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజుకు ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాల నడుమ, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనను సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు.

**- రామరాజ్య స్థాపనే లక్ష్యం : ఎమ్మెల్యే**

శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఆయన జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ రాముడి బాటలో నడుస్తూ క్రమశిక్షణ, సేవాభావంతో మెలగాలని సూచించారు. "రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని, వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆ సీతారామచంద్రుడిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గండ్ర

అక్షరదర్బార్, భూపాలపల్లి/గణపురం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి నియోజకవర్గవ్యాప్తంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పలు దేవాలయాలను సందర్శించి, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ రామాలయం, అలాగే సింగరేణి 1000 క్వార్టర్స్‌లో జరిగిన కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం పూజలు చేశారు. అనంతరం గణపురం మండలంలోని ధర్మారావుపేట, బుద్దారం, బసవరాజుపల్లి, చెల్పూర్, మైలారం గ్రామాల్లోని ఆలయాలతో పాటు, కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని రామాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు.

**- ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి.. ఎమ్మెల్యే**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గారు మాట్లాడుతూ.. సీతారాముల కళ్యాణం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని కొనియాడారు. "రామరాజ్య స్థాపనే లక్ష్యంగా, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధర్మం పెంపొందాలని ఆకాంక్షిస్తున్నాను.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

**డిజిటల్ విప్లవంలో భాగంకండి!**

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915